Regd. No. H/NL-18

ఏడుప్రతి 50 పైసలు

శుక్రవారం 8-9-1978

నెల్లూరు
శ్రీనివాసమహల్ లో
2-9-78 నుండి ప్రతిరోజు
11-30 నుండి 2 గంటలవరకు
ఒక హిందీచిత్రం
ప్రదర్శింపబడును
- డిస్ట్రిబ్యూటర్సు -
రాజశ్రీ (ప్రై) లిమిటెడ్
విజయవాడ.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 36

రూ. 100 వస్త్రములను కొని
రూ. 15000 ఉచితబహుమతులను
పొందండి
మొదటి బహుమతి
ఆల్విన్ పుష్పక్ స్కూటరు
రెండవ బహుమతి -
టెలివిజన్
ఇంకనూ 50 వివిధబహుమతులు కలవు
పూర్ణా డిపార్టుమెంటల్ స్టోర్సు
సంతేవారుపేట - నెల్లూరు.

# శ్రీనివాసులు రెడ్డిని పార్టీనుంచి తొలగిస్తారా

( మా రాజకీయ పరిశీలకుడు )

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిని పార్టీ నుండి తొలగిస్తారా? అందరూ అనుకుంటున్న ప్రశ్న ఇది. కాని మేము ఆ ప్రశ్నను త్రిప్పివేయదలచాము. పార్టీ నుండి బహిష్కృతుడగుటకు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అనివార్య పరిస్థితులను సృష్టిస్తున్నాడా? అని మేము ప్రశ్నిస్తున్నాము.

మా ఊహే సరైనదని మా అభిప్రాయం. పార్టీ తొలగించదలచినా, అటువంటి పరిస్థితులు ఆయన కల్పిస్తేనే జరుగుతుంది. అటువంటి పరిస్థితులు కల్పించదలచుకుంటే, శ్రీనివాసులురెడ్డి తెలిసే బుద్ధిపూర్వకంగానే కల్పించుటకు సిద్ధపడాలి. ఏమైనా ఫలితం ఒకటే!

తొలగించవలసిన పరిస్థితులను శ్రీనివాసులురెడ్డి సృష్టిస్తున్నాడని మేమంటున్నామంటే, నిరాధారంగా మాత్రం కాదు. గతంలో ఆయన రాజకీయాలను బట్టి ఆ విధంగా అనవలసి వస్తున్నది. మొదట కొంతకాలం ఏదైనా పరిశ్రమ ఉందని ముఖ్యమంత్రిని అనుసరించడం, ఏమీలేక పోయేసరికి ఎదురు తిరగడం ఆయనకు అలవాటుగా వస్తున్నది. పి. వి. నరసింహారావు గారి ప్రాభవం మంత్రివర్గంలో దళారీలు లేకుంటే, తాను ఆయనకు (పి.వి.కి) భక్తాగ్రేసరుణ్ణి [illegible] మతి గ్రంథ [illegible] ప్రకటించాడు. కాని కొంతకాలం తర్వాత ఆ పి.వి.నే ఎంత నీచంగా తిట్టేదీ మనం

—తరువాత 7వ పేజీలో

# వి. ఆర్. కాలేజి బి. ఎ. విద్యార్థి చిత్రవధ!

వి. ఆర్. కాలేజి బి ఎ విద్యార్థి నవకోటి సుకుమార్ (22)ను 5 తేది రాత్రి 12-30 గంటలప్పుడు దర్గామిట్టలోని శక్తి వత్సలనగర్లో ఎవరో దారుణంగా హత్య చేశారు. హత్యంటే ఒక్కపోటో, రెండు పోట్లో పొడిచిచంపడం కాదు; గొడ్డలితో తలనరికి, తలమీద ఒంటిమీద కత్తితో చీకరకొంటి, ముక్కచెక్క చిత్రవధ చేశారు. శవాన్ని గుర్తుపట్టడానికి వీల్లేనట్టుచెయ్యాలని ప్రయత్నించారేమో ననిపిస్తుంది ఆ చిత్రవధచూస్తే!

—తరువాత 6 వ పేజీలో



సుకుమార్

భారతదేశంలో అత్యధికంగా అమ్ముడగుచున్న



"మిట్సుబిషి"

పవర్ టిల్లర్

'ఆరు' జతల ఎద్దుల పనినిచేయును— 'ఒక్క' జత ఎద్దులపోషణతోనే. డీసెల్ ఆయిల్ ఖర్చుతక్కువ. రిపేరు ఖర్చు తక్కువే. 25 ఎకరములలోపు రైతులకు ఇది ఎంతగానో ఉపయోగపడును. ట్రాక్టరుతో 6 సాళ్ళు దీనికి మడకతో సమానం. ట్రాక్టరువలె నునుగులు వేయ నవసరంలేదు.

బహుముఖ ప్రయోజనాకారి 'మిట్సుబిషి'

★ ఎల్లుక్కి ★ రొంపిదుక్కి ★ కుప్పనూర్పుడు ★ 1½ టన్ను బరువు లాగుట ★ పైరులపై మందుచల్లుట ★ నీళ్లు పంపుచేయుట ★ పంటల మధ్య కలుపుతీయుట, ఇంకెన్నో!

Mfd. by: V. S. T. Tillers Tractors Ltd.
Bangalore-48

In technical collaboration with

MITSUBISHI
Heavy Industries: JAPAN

మా డీలర్లు:

ఇండస్ట్రియల్ ఇంజనీర్స్

ఫోన్ నెం. 445

ఆర్. ఆర్. స్ట్రీట్ — నెల్లూరు.

ఫ్రీ డెమాన్‌స్ట్రేషన్ కొరకు సంప్రదించండి

బ్యాంకు అప్పులు ఇప్పించుటకు సహకరించెదము.

# పల్లెల్లో దొంగతనాలు పెచ్చు పెరిగిపోయాయి- ఒక్కటీ పట్టుబడడంలేదు!

పల్లెల్లోనూ దొంగతనాలు పెచ్చు పెరిగిపోయాయని, ఒక్కటీ పట్టుబడడం లేదని, ప్రజలకు రక్షణే లేకుండా పోయిందని గతవారం ప్రస్తావించాము. ఆమధ్య కోవూరు తాలూకా మినగల్లులో జరిగిన విలువ దోపిడీ గురించి వ్రాసేముందు ఈ వారంలో కొమ్మిపూడిలో జరిగిన పెద్ద దొంగతనాన్ని గురించి వివరిస్తాము-

నెల్లూరు తాలూకా కొమ్మిపూడిలో బత్తల వుల్లారెడ్డి ఇంట్లో 5 తేది రాత్రి దొంగలుపడి 20 వేల రూపాయల ఖరీదు చేసే 43 సవర్ల నగలు దోచుకున్నారట. నగలు మిద్దెమీద కొయ్యబీరువాలో దాచి వుంచారట. దొంగలు బీగమ్ములు వంచి, లోపలయున్న బీరువాలోవున్న సొత్తునంతా సద్దంగా దొంగలించుకపోయారు. అప్పుడు వుల్లారెడ్డి ఇతర కుటుంబీకులందరూ మిద్దెమీదనే నిద్రపోతుండినారట.

ఆ నగలు చాలారోజులుగా తమ బంధువుల ఇంట్లో దాచివుంచి, ఇటీవల్నే తెచ్చుకున్నారట. దొంగలకు దోచిపెట్టడానికే తెచ్చుకున్నట్లున్నారు పాపం!

## జిల్లావార్తలు

6 తేది పోలీసుకుక్కలు వచ్చాయట. అవి ఏమైనా వాసనపట్టాయో లేదో తెలియదు. మన్నారు వినాయక చవితికి కుడుములు కోసం బియ్యపుపిండి ఆరబోశారట ఆ గదిలో. దొంగల కాలి అడుగులు ఆ బియ్యపుపిండిమీద పడ్డాయట. ఈ ఆధారంతో ఆచూకీ లాగాలి.

అర్రాత్రే పల్లెప్రముఖ శ్రీ మొలకల గోపాలరెడ్డి ఇంట్లో దొంగలు పడ్డారట. గ్యారేజ్ బీరువా తెరవబోయారట. ఇంతలో అలికిడి ఇంట్లోవాళ్ళు లేవటంతో దొంగలు కాలికి బుద్ధిచెప్పారు.

గతవారమే ఇవ్వవలసిన పాతసంగతి. ఆమధ్య కోవూరు తాలూకా మినగల్లుకు సంబంధించిన స్త్రీలు బుచ్చిలో మొదటి ఆట సినిమాచూసి స్వంత వూరికి ఎడ్లబండిలో ఇంటికి పోతుండినారట. ఎవరో ఒకవ్యక్తి బండివెనుక నడుస్తుండినాడట. అతండి మినగల్లే గాబోలు, తోడుగా వున్నాడులే అని బండిలోని స్త్రీలు అనుకున్నారట. పంచేడు దగ్గర రోడ్డుమలుపుకు పోయేసరికి, వెనుక వస్తుండిన వ్యక్తి బండిమీద ఒక దెబ్బ వేశాడట. ఆ దెబ్బకు బండి తోలుతుండినవాడు బిత్తరపోయి బండివదలి పారిపోయాడట. ఆ కొత్తవ్యక్తి ఆడవాళ్ళ వొంటిమీదవుండిన నగలన్నిటినీ దోపిడిచేసుకొని ఆ చీకట్లో కనుమరుగైపోయాడట.

మగవారి తోడులేకుండా రాత్రిపూట స్త్రీలు పరాయి వూరికి సినిమాకు ఎందుకు పోయారో, సినిమాకుపోతూ ఒంటినిండా నగలు ఎందుకు సింగారించుకొని పోయారోనని, మంచి గుణపాఠమే!

దోపిడిచేయబడిన నగలవిలువ కనీసం ఆరవైవేలైనా వుంటాయన్నారు. ఈ దొంగతనం పోలీస్ రిపోర్టు అయిందా? అయితే పోలీసేమైనా పట్టిందా? ఏమైనా పల్లెల్లో దొంగతనాల బాధ భయం చాలా ఎక్కువగా వున్నాయి. పోలీస్ అదుపు చర్యలు ఏవైనా అమలు జరిగితే తప్ప, ఇవి అదుపులోకి రావు.

### కృష్ణపట్నానికి 5 లక్షలు

కృష్ణపట్నం రేవు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 5 లక్షలు కేటాయించిందని సమాచార శాఖీయుల వర్తమానం. ఆ అభివృద్ధి ఏమిటో, ఈ లక్షలతో ఏదెంతవరకు జరుగుతుందో, దానివల్ల ప్రయోజనమేమిటో - ఏమీ తెలియదు. నిజంగానే రేవును అభివృద్ధి చెయ్యాలంటే 5 లక్షలు ఒకమూలకుకూడా చాలవు. మరి ఈ ఐదులక్షలు ఎందుకు ఆ రేవులో పోస్తున్నారో అర్థం కాదు.

ఇక్కడ అప్పుడప్పుడు ఐదు పది ఇచ్చే దానికన్నా, కృష్ణపట్నాన్ని ఒక సమగ్రమైన రేవుగా రూపొందించే పథకం తయారుచేసి, ఎన్ని లక్షలైనా దాన్ని అమలుచెయ్యటం మంచిదికదా? చేవం రేవుగా కృష్ణపట్నం ఉపయోగపడనుందని అందరూ చెప్పుతుంటారు. ఆమధ్య బ్రిటిష్ నిపుణులుకూడా వచ్చి చూచిపోయారు. బ్రిటిష్ ప్రభుత్వం ఈ రేవును అభివృద్ధి చెయ్యబోతుందని, కృష్ణపట్నానికి మంచిరోజులు అర్జంటుగా రాబోతున్నాయని, అనగా మనజిల్లాకే మహర్దశ కలగబోతూందని మనం అప్పుడు చంక లెగరేసుకొన్నాం. కానీ అదింతదాకా జరగలేదు. ఆ బ్రిటిష్ నిపుణులేమయ్యారో, వారి రిపోర్టు ఏమైందో ఇంతదాకా తెలియలేదు.

దానివల్ల రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ వహించి, కృష్ణపట్నానికి కొరత దారిచూపాలి.

### ఉదయగిరి ప్రయాణీకుల ఇక్కట్లు

ఉదయగిరి తాలూకా, తూర్పు ఎర్రబల్లి అన్నదామెర్ల గొల్లపేట కోయివారి పల్లెగ్రామాలకు బస్సు సౌకర్యం లేదట. అందువల్ల తాలూకాలో వివిధప్రాంతాలకు

-కొరవ 7 వ పేజీలో



తమ్మాయిపాలెం హైస్కూలు ప్రారంభోత్సవ సభలో విద్యామంత్రి వెంకటరామరెడ్డికి విరాళపు చెక్కును ఇస్తున్న దాత దువ్వూరు ఆదిశేషారెడ్డి

# గురుపర్వం...

[5 తేది ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. ఆ సందర్భంలో సాగిన "రసిక్" రచన ఇది.–సం.]

★★ రసిక్ ★★

కరుణార్ద్రహృదయుండు
కవిలోక గురువరుడు
వాల్మీకి వంద్యుండు
ఓ కూనలమ్మా!

పికవాణి, శుకవాణి
కళ్యాణి, గీర్వాణి
ప్రాచేతసుని వాణి
ఓ కూనలమ్మా!

వేదముల్ విభజించి
జగతి వెలుగను పెంచి
వ్యాసుడాయె విరించి
ఓ కూనలమ్మా!

కృష్ణచరితము పలికి
కృష్ణచరితము పలికి
కృష్ణదయ్యెను భువికి
ఓ కూనలమ్మా!

అలవశిష్ఠుని కరుణ
ఆ కౌశికుని వలన
రాముడందెను రాణ
ఓ కూనలమ్మా!

బలరామకృష్ణులను
ఏడయురే విద్యలను
సాందీపనుల కృపను
ఓ కూనలమ్మా!

వ్యాకృతిని ప్రణయించె
భాషకాకృతి నిచ్చె
పాణినిం భువిమెచ్చె
ఓ కూనలమ్మా!

అలపరశంభు కృపను
యీదమ్మ విలసిల్లె
శివము భువిపై నిగిచె
ఓ కూనలమ్మా!

దుఃఖ తత్త్వముకెరిగె
దుఃఖ మూలము వెదకె
తెలిసి బుద్ధుడు పలికె
ఓ కూనలమ్మా!

"హింస తలపెట్టకుడు
ప్రేమ పథమున నడుడు"
అనెకి మాన్యుడు జినుడు
ఓ కూనలమ్మా!

-కొరవ 7 వ పేజీలో

మీ ఆదరణే మా ఆదర్శం ఒకసారి విచ్చేయండి

అర్యా,

12 సంవత్సరములనుండి మీ హృదయమును చేరదీసి చెదరని ముద్ర వేసుకొని దిన దిన ప్రవర్ధమాన మగుచున్న మా

ఫ్యాన్సీ ఎలక్ట్రికల్ వర్క్సు

(విజయ లక్ష్మీ టాకీసుకుపోవు వీధిప్రక్కన)

మెయిన్‌రోడ్డు, స్టోన్‌హవున్‌పేట, నెల్లూరు.

మా వద్ద అన్నిరకముల కరెంటు సామానులు సరసమైన ధరలకు, నమ్మకమైన వస్తువులు దొరుకును

టి. ప్రకాశరావు

(ప్రొప్రయిటర్, ఫ్యాన్సీ ఎలక్ట్రికల్ వర్క్సు)

## •• ఉత్తరక్రియలు ••

మా తండ్రి

### అడపాల సుబ్బారెడ్డిగారు

3-9-78 తేది మధ్యాహ్నం 3 గంటలకు స్వర్గస్థులైనారు.

వారి ఉత్తరక్రియలు

19-9-78 తేది మంగళవారం నిలుపు

20-9-78 తేది బుధవారం ఎత్తురేవు

పార్లపల్లిలో మా స్వగృహమున జరుగును.

కాన తెలియజేయుట మైనది.

— కుమారులు —

అడపాల వెంకట్రామరెడ్డి గోపాలరెడ్డి
చంద్రశేఖరరెడ్డి

# తక్కువ బడ్జెట్ చిత్రాలపైకి నిర్మాతల దృష్టిమళ్లింది!

తెలుగు-కన్నడాల్లో నిర్మించబడిన తక్కువ బడ్జెట్ చిత్రం 'బొమ్మరిల్లు' శత దినోత్సవం జరుపుకోవడం పరిశ్రమలో కలకలాన్ని లేవదీసింది. భారీతారాగణంతో రంగుల్లో, స్కోపుల్లో ఆట్టహాసంగా తీసిన చిత్రాలు వెల్లిలా వస్తుంటే, ఒక సాధారణ చిత్రం మూడుకోట్లు ప్రదర్శింపబడటంతో పారిశ్రామికులు తక్కువ బడ్జెట్ చిత్రాల పైకి దృష్టి మళ్ళించారు. ఇది శుభసూచకం.

ఇటీవలే న్యూ ఉడ్‌లాండ్స్‌లో 'బొమ్మరిల్లు' శతదినోత్సవాన్ని నిర్మాతలు జరిపారు. నిర్మాతలు శతదినోత్సవాన్ని కూడా కొత్త తీరులోనే నిర్వహించారు. షీల్డులు బహుమతులివ్వడాలు మామూలే అయినా, ఈ సభలో ఉపన్యాసాలు లేవు. చాలా సింపుల్‌గా సీదాగా చేశారు. దాసరి నారాయణరావు అధ్యక్షత వహించి ఒక్క ఉపన్యాసం మాత్రమే ఇచ్చారు. ఇదీ చాలా సంతృప్తిగా ఉంది. ఆయన తీస్తున్న 'బొమ్మరిల్లు' చిత్రానికి దర్శకుడు కొత్త దర్శకులను పరిచయం చేయాలనుకున్న అవసరాన్ని ఆయన తెలియజేశారు. 'తాత-మనవడు' చిత్రంలో తనను నిర్మాత మొదట దర్శకుడుగా పరిచయం చేయకపోతే తన స్థితి ఎట్లా ఉండేదోనని కూడా ఆయన వినమ్రంగా చెప్పారు. అదే ఆయనలోని విశిష్టత. శతదినోత్సవ సభ మొత్తం గంటలో ముగిసింది. అందరూ ఆనందించారు.

## 'దర్ మోహనరంగ స్వాధీనం-'కామదాహం' నిర్మాణం

భవానీ మూవీస్‌వారు కృష్ణ కథానాయకుడుగా 'దర్ మోహనరంగ' చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం విడుదలయింది కూడా. సెన్సారువారు ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలను కత్తిరించేశారు. ఐతే ఆ కత్తిరించిన సన్నివేశాలు, విడుదలైన చిత్రంలో ఉన్నవని తెలుసుకున్నారు. విజయవాడ ప్రాంతాన ఒక థియేటరులో ఈ చిత్రం ప్రదర్శన జరుగుతుండగా పోలీసులు విషయం తెలుసుకుని ఆ ప్రింట్‌ను స్వాధీనపరుచుకుని, కేసు నమోదుచేశారు.

సెన్సారు చేసిన భాగాలను నిర్మాతలు విడుదల కాపీలలో చొప్పించడం సర్వసాధారణంగా జరుగుతూనే ఉంటుంది. అయితే దీన్ని పట్టించుకునేవారే తక్కువ.

'దర్ మోహనరంగ' చిత్రాన్ని నిర్మించిన వారే యిప్పుడు 'కామదాహం' అనే చిత్రానికి స్క్రిప్టు తయారుచేస్తున్నారు.

## కాశ్మీరులో 'కుమారరాజా'

సత్యచిత్రవారు 'కుమారరాజా' చిత్రం షూటింగ్ కాశ్మీరులో జరిపారు. కాశ్మీరు షూటింగుకు మద్రాసు నుంచి పత్రికా ప్రతినిధుల బృందాన్ని కూడా తీసుకువెళ్ళారు. ఆగస్టు 11 తేదీనుంచి శ్రీనగర్‌లో షూటింగ్ జరుగుతూంది. 12 తేదీన మద్రాసు నుంచి పత్రికలవారు బయలుదేరి 14 తేదీ సాయంత్రానికి శ్రీనగర్ చేరారు. నాలుగురోజులు అక్కడ ఉండి షూటింగ్ కార్యక్రమాన్ని చూసి ఆగస్టు 22 తేదీ మద్రాసు చేరింది బృందం.

'కుమారరాజా'లో కృష్ణ త్రిపాత్రాభినయం చేస్తున్నాడు. తండ్రి, ఇద్దరు కుమారుల పాత్రలను ఆయన ప్రతిభావంతంగా ధరిస్తున్నారట. అంతకన్నా ఎక్కువ శ్రద్ధతో కెమెరావర్క్ స్వామి చిత్రీకరిస్తున్నాడట. వి. సాంబశివరావు దర్శకుడు.

శ్రీనగర్‌కు వచ్చికల మిట్టల్లో ఉన్న 'చష్మషాహి' గార్డెన్సులో, దాల్ లేక్‌లో కృష్ణ-లత, కృష్ణ-జయప్రదలపై పాటలను చిత్రీకరించారు. చష్మషాహికి కొద్ది దూరంలో ఉన్న శంకరాచార్య గుడి దగ్గర కృష్ణ-సత్యనారాయణ, మోహన్‌బాబు, రాజబాబులపై ముష్టి యుద్ధాలు తీశారు. దాల్ లేక్‌లో కృష్ణ, సత్యనారాయణల పడవ పరుగుల దృశ్యాలను చిత్రీకరించారు. గుల్మర్గ్ వెళ్ళేదారిలో రోడ్డుకిరువైపులా ఎత్తయిన దేవదారు వృక్షాలమధ్య

> 'శారద'

కృష్ణ ద్విపాత్రాభినయంలో పాట చిత్రీకరణ జరిగింది.

కన్నడంలో సూపర్‌హిట్ అయిన 'శంకర గురు' చిత్రం ఆధారంగా సత్యనారాయణ సూర్యనారాయణలు యీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు

## తేదీనెంబరు 1

'తేదీనెంబర్ 1' అట ఏంపేర్లండీ? రానురానూ మనసినిమాలు జంత జిబాతు నచుకుగా విగతాంపోతున్నాయేమిటి? చేవి ఫిల్మ్ ప్రొడక్షన్ నిర్మించే ఈ చిత్రంలో తేదీనెంబరు 1గా పద్మశ్రీ, 'ప్రేమ ప్రపూర్ణ' బిరుదాంకితులైన ఎన్. టి. రామారావు నటిస్తున్నారు. ఆయన జంట జయసుధ. కె. రాఘవేంద్రరావు దర్శకుడు.

## దాసరి దర్శకత్వంలో 'కోరికలే గుర్రాలయితే'

'ఇదెక్కడిన్యాయం' నిర్మాత శ్రీ జగదీష్‌చంద్రప్రసాద్ నిర్మిస్తున్న ఈస్ట్‌మన్ కలర్ చిత్రానికి 'కోరికలే గుర్రాలయితే' అని నామకరణం చేశారు. దాసరి దర్శకత్వం వహించే ఈ చిత్రంలో స్త్రీమనస్తత్వానికి, తొందరపాటుకు సంబంధించిన సన్నివేశాలుంటాయట.

సత్యం సంగీతం నిర్వహిస్తున్న ఈ చిత్రంలో మురళీమోహన్, ప్రభతో పాటు మోహన్‌బాబు, కాంతారావు, ఫటాఫట్ జయలక్ష్మి, నిర్మల, జయమాలిని కూడా నటిస్తున్నారు. ★

# ప్రశ్నోత్తరావళి

పఠాన్ ఖాదర్‌ఖాన్ నెల్లూరు

i) మృణాల్ సేన్ 'ఒకఊరికథ'కు సినోపుతప్పు రద్దు చేశారా? ఆ చిత్రం ఇంతవరకు ఎందుకు విడుదల కాలేదు? భారీచిత్రాల పోటీవల్లనా లేక డిస్ట్రిబ్యూటర్లు ముందుకు రాకనా?

★ వినోదపుపన్ను రద్దుచేయలేదు. 'ఒక ఊరికథ' విదేశీ వ్యాపారం బాగా జరుగుతూంది. నవయుగవారు ఆంధ్రప్రదేశ్‌లో విడుదల చేస్తారు.

ii) నటి జాహ్నవి రామేశ్వరి పూనా ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థిని వివాహమాడిందా?

★ ఇంకా పెళ్ళి చేసుకోలేదు. ప్రేమాయణం జరుపుతున్నారు.

iii) 'బొమ్మరిల్లు' శతదినోత్సవం ద్వారా దర్శకుడు రాజాచంద్ర, దాసరి నారాయణరావుకు తగిన శిష్యుడనిపించుకున్నాడు. మరి దాసరిగారేమో కలర్ చిత్రాల మోజులో పడిపోయారు, ఏమిటీ విడ్డూరం?

★ గురువుకూడా మొదట బ్లాక్ అండ్ వైట్ చిత్రాలనే తీశారు. ఇదే లాభదాయకమని యిప్పటికీ ఆయన నమ్ముతున్నారు. కాని మార్కెట్‌లో పోటీని తట్టుకునేందుకు రంగుల బొమ్మలు తీయక తప్పడంలేదని ఆయనే అంటున్నారు.

iv) 1978 లో విడుదలైన 'దాక్టరు బాబు' చిత్రం తర్వాత నటి జయలలిత ఒకటి రెండు తప్పింగు చిత్రాల్లో తప్ప నటించలేదు. ఆమె చిత్ర రంగం నుండి నిష్క్రమించినట్లేనా?

> **ప్రశ్నోత్తరావళి**
>
> పాఠకులు ప్రశ్నలను ఈ క్రింది చిరునామాకు పంపాలి.
>
> 'శారద'
>
> 9A/2 దొరసామిగ్రామణి వీధి
>
> మద్రాసు 26

★ దాదాపు నిష్క్రమించినట్లే!

యం. మనోహర్ విడవలూరు

ప్రముఖ విలన్ మోహన్‌బాబు, స్వర్గీయ ఆర్. నాగేశ్వరరావు కుమారుడా?

★ కాదు. ...

కె. వి. సత్యనారాయణ గూడూరు

నటుడు హరనాథ్ అడ్రస్ తెలియచేయండి.

★ లక్ష్మణ్ ఇ చెట్టి స్ట్రీట్, టి. నగర్, మద్రాసు- 17. ★





కొత్తది నల్లది శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.

20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కానండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుండి బయటకు వచ్చే ముందే పరీక్షించబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టి బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త నిప్పో సూపర్ బ్యాటరీ

National

సాంకేతిక నైపుణ్యం: జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత: ఇండో నేషనల్.

## (జిల్లాపరిషత్తు-నెల్లూరు ఉద్యోగముల ప్రకటన 2వపేజి తరువాయి)

# అనుబంధము

| వరుస సంఖ్య | ఉద్యోగము పేరు | జీతము స్కేలు | 1-7-78 నాటికి వయఃపరిమితి (వయస్సు) | విద్యా తదితర అర్హతలు | ప్రస్తుతము ఉన్న ఖాళీల సంఖ్య | వానిలో డి.యూ. సి. క్వాలిఫైడ్ అభ్యర్థులు ఇవ్వ బడి పనిచేయు చున్నవారు | రిజర్వుడు ఖాళీలు Ses | Sts | Ph | Ex-army | బి. సి. లు ఎ. | బి. | సి. | డి. | ఓ. సి. |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 1. | బి. యిడి. అసిస్టెంటు టీచర్లు 'సైన్సు' | రు 320-14-460-15-580 | 18 సంవత్సరముల పైబడి 55 సంవత్సరములకు లోబడి యుండవలయును | బి. యస్. సి. మరియు బి. యిడి. | 4 | 1 | — | 2 | — | — | — | 1 | — | — | 1 |
| 2. | బి. యిడి. అసిస్టెంటు టీచర్లు (లెక్కలు) | డిటో | డిటో | బి. ఎ. లెక్కలు, బి. యిడి. లేక బి. యస్. సి. లెక్కలు మరియు బి. యిడి. | 6 | 2 | 3 | 1 | — | — | 1 | — | — | — | 1 |
| 3. | బి. యిడి. అసిస్టెంటు టీచర్లు (సోషల్ స్టడీస్) | డిటో | డిటో | బి. ఏ. ఆర్ట్సు మరియు బి. యిడి. | 5 | — | 1 | 1 | — | — | — | 1 | — | — | 2 |
| 4 | తెలుగు పండితులు గ్రేడు 2 | రు 290-11-400-15-520 | డిటో | ఆంధ్ర విశ్వవిద్యాలయ భాషాప్రవీణ లేక శ్రీ వెంకటేశ్వరవిద్యాలయ తెలుగు విద్వాన్ లేక ఉస్మానియా విశ్వవిద్యాలయ బి. ఓ. యల్. లేక తెలుగుఆప్షనల్ సబ్జక్టుగా కలిగిన బి. ఎ. మరియు పండిట్ ట్రైనింగ్ లేక బి. ఇడి. లేక బి. టి. లేక సెకండరీగ్రేడుట్రైనింగ్ లేక హయ్యర్ ఎలిమెంటరీగ్రేడు ట్రైనింగ్ | 9 | — | 7 | 2 | — | — | — | — | — | — | — |
| 5. | హిందీపండితులు గ్రేడు-2 | రు 290-11-400-15-520 | డిటో | దక్షిణ భారత హిందీప్రచారసభ, మద్రాసువారి రాష్ట్రభాషావిశారద లేక సాహిత్య సమ్మేళన అలహాబాద్‌వారి సాహిత్యరత్న లేక విద్యాపీఠ దేవగర్ వారి సాహిత్యభూషణ్, లేక హిందీ ప్రచారకసభ హైదరాబాద్‌వారిభూషణ్ లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే గుర్తింపబడిన ఇతర అర్హతలు లేక హిందీ ఆప్షనల్ సబ్జక్టుగా కలిగిన బి. ఎ. మరియు దక్షిణభారత హిందీ ప్రచారసభ మద్రాసువారి ప్రచారక్ ట్రైనింగ్ లేక హిందీప్రచారసభ హైదరాబాదువారి హిందీశిక్షణ లేక ప్రభుత్వ పరీక్షల కమిషనర్, హైదరాబాదు వారు యిచ్చిన హిందీపండిట్ ట్రైనింగ్ సర్టిఫికేటు లేక బి. యిడి. లేక సెకండరీగ్రేడు ట్రైనింగ్ లేక హయ్యర్ ఎలిమెంటరీగ్రేడు ట్రయినింగ్. | 3 | 2 | 6 | 2 | — | — | — | — | — | — | — |
| 6. | సంస్కృతపండితులు గ్రేడు-2 | రు 290-11-400-15-520 | 18 సంవత్సరములపైబడి 55 సంవత్సరములకు లోబడియుండవలయును | ఆంధ్రప్రదేశ్‌లోని ఏవిశ్వవిద్యాలయమునందైనను, సంస్కృత ఓరియంటల్ టైటిల్ పరీక్ష లేక ఏ విశ్వవిద్యాలయమునందైనను సంస్కృత పట్టపరీక్ష గ్రాడ్యుయేట్ డిగ్రి మరియు పండిట్ ట్రైనింగ్ లేక బి. యిడి. లేక బి. టి. లేక సెకండరీగ్రేడు ట్రయినింగ్ లేక హయ్యర్ ఎలిమెంటరీగ్రేడు ట్రయినింగ్ | 1 | 1 | — | — | — | — | ... | — | — | — | 1 |
| 7. | ఉర్దూపండితులు గ్రేడు 2 | డిటో | డిటో | ఆంధ్రప్రదేశ్ ఏ విశ్వవిద్యాలయము యొక్కయు లేక గుర్తింపబడిన ఏ యితర విశ్వ విద్యాలయముయొక్క ఉర్దూ పట్టపరీక్ష (గ్రాడ్యుయేట్ డిగ్రీ) లేక గుర్తింపబడిన విశ్వవిద్యాలయముచే యివ్వబడిన ఉర్దూ ఓరియంటల్ టైటిల్ పరీక్ష సర్టిఫికేట్ మరియు మున్షీ ట్రయినింగ్ లేక పండిట్సు ట్రైనింగ్ లేక బి.యిడి. ట్రైనింగ్ లేక బి. టి. లేక సెకండరీ లేక హయ్యర్ గ్రేడు ట్రైనింగ్. | 1 | — | 1 | — | — | — | ... | — | — | — | — |
| 8. | డ్రాయింగు ఉపాధ్యాయులు | రు 260-10-480 | డిటో | ఎస్.ఎస్.ఎల్. సి. లేక హెచ్. ఎస్. సి, లేక పూర్తిచేసిన ఎస్.ఎస్.ఎల్.సి. మరియు డ్రాయింగ్ హయ్యర్ గ్రేడు టెక్నికల్ పరీక్ష లేక గవర్నమెంట్ ఫైను ఆర్ట్సు కాలేజి, హైదరాబాదు వారి ఆర్ట్సులో ఇంటర్‌మీడియట్ పరీక్ష లేక సైదాపేట, మద్రాసు ఎడ్యుకేషనల్ హ్యాండు వర్క్సు మరియు డ్రాయింగ్ టీచర్సు కాలేజి సర్టిఫికేటు ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు డ్రాయింగు పరీక్ష లేక గవర్న | 5 | 2 | — | 2 | — | — | — | — | — | — | 5 |

—తరువాయి 11 పేజీలో

(జిల్లాపరిషత్తు - నెల్లూరు ఉద్యోగముల ప్రకటన : 10-వ పేజి తరువాత) అనుబంధము

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | మెంటు టెక్నికల్ హయ్యర్‌గ్రేడు డ్రాయింగ్ పరీక్ష మరియు లోయర్ లేక హయ్యర్ టెక్నికల్ టీచర్సు సర్టిఫికేటు 'టి. టి సి.' | | | | | | | | | | | |
| 9. | సెకండరీగ్రేడు ఉపాధ్యాయులు | రు 250-10-430 | 18 సంవత్సరములపైన 55 సంవత్సరములలోపల | ఎస్. ఎస్. ఎల్. సి లేక ఎస్. ఎస్. సి. మరియు సెకండరీగ్రేడు ట్రైనింగ్ లేక సీనియర్ బేసిక్ టీచర్సు ట్రయినింగ్. | 108 | 91 | 39 | 24 | — | ... | 8 | 10 | 1 | 7 | 19 |
| 10. | హయ్యర్‌గ్రేడు ఉపాధ్యాయులు (పంచాయతి సమితి) | రు 180-9-270-10-350 | డిటో | 8-వ స్టాండర్డు మరియు హయ్యర్ గ్రేడు ట్రైనింగ్ | 47 | 24 | 10 | 6 | ... | ... | 8 | 4 | ... | 4 | 20 |
| 11. | హయ్యర్ గ్రేడ్ ఉర్దూ ఉపాధ్యాయులు [పంచాయతి సమితి] | డిటో | డిటో | 8-వ స్టాండర్డు 'ఉర్దూ' మరియు హయ్యర్ గ్రేడు ట్రైనింగ్ | 10 | 4 | 2 | 1 | ... | ... | 1 | ... | 1 | 1 | 4 |
| 12. | సెకండరీగ్రేడు ఉర్దూ ఉపాధ్యాయులు [పంచాయతి సమితి] | రు 250-10 430 | డిటో | ఎస్. ఎస్. ఎల్. సి. ఉర్దూ లేక యస్. యస్ సి. మరియు సెకండరీ గ్రేడు ట్రైనింగు లేక సీనియర్ బేసిక్ టీచర్సు ట్రైనింగ్. | 2 | 2 | 1 | 1 | ... | ... | ... | ... | — | ... | ... |
| 13. | పి. ఇ. టి. టీచర్లు హయ్యర్ గ్రేడు | రు 290-11-400-15-520 | డిటో | 1) గుర్తింపబడిన విశ్వవిద్యాలయ ఇంటర్మీడియెట్ పరీక్ష లేక 2) గుర్తింపబడిన విశ్వవిద్యాలయ ప్రీయూనివర్సిటీ కోర్సు పరీక్ష లేక 3) హయ్యర్ సెకండరీ మరియు మల్టీపర్పస్ పాఠశాల 12 వ క్లాసు పరీక్ష లేక 4) సెకండరీ గ్రేడు. లేక సీనియర్ బేసిక్ గ్రేడు టీచర్సు ట్రయినింగ్ సర్టిఫికేటు మరియు 5) ఆంధ్రప్రదేశ్ మద్రాసు ప్రభుత్వము వారి హయ్యర్ గ్రేడు ఫిజికల్ ఎడ్యుకేషనల్ టీచర్సు సర్టిఫికేటు లేక 6) మద్రాసు సంయుక్త స్టేటు గవర్నమెంటువారు మాజీ సైనికులకు తగ్గించు కోర్సులో శిక్షణ పొందినట్లు వారిచ్చిన హయ్యర్ గ్రేడు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్సు సర్టిఫికేటు లేక 7) మద్రాసు సంయుక్త రాష్ట్రము 1938 సం. నకు ముందు ఫిజికల్ ట్రయినింగులో టీచర్స్ సర్టిఫికేటు పురుషులకు లేక 1938 లో పొందినట్టి ఫిజికల్ ఎడ్యుకేషనల్ టీచర్సు సర్టిఫికేటు లోయర్‌గ్రేడు లేక 9) 1927 నకు ముందు మద్రాసు సంయుక్త రాష్ట్రము ఇచ్చిన జిమ్నాస్టిక్స్ టీచర్సు సర్టిఫికేటు లేక 10) ఫిజికల్ ఎడ్యుకేషనల్‌లో మద్రాసు గవర్నమెంటు డిప్లమా (స్త్రీలు) | 1 | ... | — | 1 | ... | ... | ... | ... | — | ... | ... |
| 14. | వీవింగు టీచర్లు | రు 290-11-400-15-520 | డిటో | గవర్నమెంటు ట్రయినింగ్ కాలేజి నెల్లూరులో వీవింగునందు శిక్షణపొంది పాసైన సర్టిఫికేటు లేక గవర్నమెంటు టెక్నికల్ పరీక్షయందు హయ్యర్ గ్రేడు వీవింగ్ లేక విద్యాశాఖాడైరెక్టరు వారిచే గుర్తింపబడి పై అర్హతలకు సమానమైన ఏ ఇతర సర్టిఫికేటు మరియు టెక్నికల్ టీచర్సు సర్టిఫికేటు లోయర్‌గ్రేడు మరియు ఎస్. ఎస్. యల్. సి. లేక హెచ్ యస్ సి. లేక పూర్తిచేసిన ఎస్. ఎస్ యల్. సి. | 1 | ... | ... | 1 | — | — | ... | ... | — | ... | — |
| 15. | రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్సు (ఆయుర్వేదిక్) | రు 200 ఫిక్సిడ్ సబ్సిడీ | 18 సంవత్సరములపైన 27 సంవత్సరములకు లోపలయుండవలెను. | ఎల్ ఐ యం లేక జి సి ఐ యం లేక బి ఎ యం మరియు ఎస్ లేక ఎ క్లాసు రిజిస్ట్రేషను సర్టిఫికేటు పొందియుండవలయును. | 2 | ... | — | ... | — | — | — | ... | ... | — | 2 |
| 16. | మెటర్నిటీ అసిస్టెంటు ఎస్ ఆర్. ఎ. డిస్పెన్సరీ 'స్త్రీలమాత్రమే' | రు 120 ఫిక్సిడ్ సబ్సిడీ | వయోపరిమితిలేదు | గవర్నమెంటు మంత్రసానుల డిప్లోమా మరియు ఆంధ్రనర్సుల మంత్రసానుల కౌన్సిలు రిజిస్ట్రేషను పొందియుండవలెను. | 3 | ... | ... | ... | ... | ... | 1 | ... | ... | ... | 2 |
| 17. | కాంపౌండర్సు (ఆయుర్వేదిక్) | రు 240-10-420 | 18 సంవత్సరములపైన 30 సంవత్సరముల లోపల వుండవలెను. | 8 వ తరగతి ఉత్తీర్ణులయి గవర్నమెంటు ఆయుర్వేదిక కాంపౌండర్ల డిప్లొమాపొంది యుండవలెను. | 3 | — | 1 | ... | ... | ... | ... | ... | ... | ... | 2 |
| 18. | కాంపౌండర్సు (అల్లోపతిక్ గ్రేడ్ 2) | రు 250-10-430 | డిటో | ఎస్ ఎస్ ఎల్ సి లేక దానితో సమానమగు అర్హతలు మరియు ఫార్మసి డిప్లొమా పొంది యుండవలెను. | 2 | 2 | 1 | — | — | — | ... | ... | ... | ... | 1 |
| 19. | రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్సు యూనాని | రు 200 సబ్సిడీ ఫిక్సిడ్ | 18 సంవత్సరములపైన 27 సంవత్సరములకు లోపలవుండవలెను | యూనాని ఏ క్లాసు లేక బి క్లాసు రిజిస్ట్రేషను సర్టిఫికేటు పొందియుండవలెను. | 1 | ... | ... | ... | ... | — | ... | ... | ... | — | 1 |

—తరువాత 12వ పేజీలో

(జిల్లాపరిషత్తు - నెల్లూరు ఉద్యోగములకు ప్రకటన : 11-వ పేజి కొరవ)

అనుబంధము

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 20. | రికార్డు అసిస్టెంటులు | రు 180-9-270-10-10-350 | 18 సంవత్సరములపైన 28 సంవత్సరముల లోపల | 8 తరగతి పాసయి యుండవలెను. | 1 | ... | ... | 1 | ... | ... | ... | ... | ... | ... | ... |
| 21. | లైబ్రేరియన్ | రు 310-14-380-15-560 | 18 సంవత్సరములపైన 30 సంవత్సరముల లోపల | డిగ్రీ అర్హతతో లైబ్రరీ సైన్సునందు డిప్లొమా పొందియుండవలెను. | 1 | ... | ... | ... | ... | ... | ... | ... | ... | ... | 1 |
| 22 | స్టెనోగ్రాఫర్ | రు 250-10-430 | డిటో | ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ యొక్క మెట్రిక్యులేషన్ పరీక్ష లేదా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపు అధారిటి క్రింద పూర్తిచేయబడిన ఎస్ ఎస్ ఎల్ సి లేదా దానికి సమానఅర్హత మరియు పైపు రైటింగ్ హయ్యర్ మరియు షార్టు హ్యాండ్ హయ్యర్ ప్యాసయి వుండవలెను | 1 | 1 | ... | ... | ... | ... | ... | ... | ... | ... | 1 |

గమనిక: పైన 6-వ కాలములో సూచించబడిన ఖాళీలు ఇప్పుడున్న ఖాళీలు మరియు నాన్ డి. యస్. సి. అభ్యర్థులు టెంపరరీ పద్ధతిని పనిచేస్తున్న ఖాళీలు కలసియున్నవి.

బి. ఓ.
వై. వి. కుమార్
కార్యదర్శి, జిల్లాపరిషత్, నెల్లూరు

టి. గోపాలరావు
కలక్టరు మరియు స్పెషలాఫీసరు,
జి. ప. నెల్లూరు.



★★ ★★

అసతో మా సద్గమయ
తమసో మా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ

అరమరికలులేని నిండుమనస్సుతో అందర్నీ ఆలరించి ఆదరించిన ఆర్ద్రహృదయుడు

# శ్రీ ఆల్తూరు రామరెడ్డి

ద్వితీయ వర్ధంతి-తే 10-9-1978 ది - సందర్భాన ఆయన పవిత్రాత్మకు,
దివ్యస్మృతికి ఇవే మా నివాళులు

—బంధుమిత్రులు.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore-(A. P.)